క్లుప్తంగా

వరద బాధితులకు సహాయం



రొంపిచర్ల: వరద బాధితులకు అండగా ఉండేందుకు మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, మండల కన్వీనర్ కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఆరేపల్లి ఎంపీటీసీ మోతుకూరి వెంకటేశ్వర్లు 7 క్వింటాళ్లన్నర బియ్యాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అందజేశారు. మండల కేంద్రమైన రొంపిచర్లకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వెళ్లిన సందర్భంగా సోమవారం ఆయనకు బియ్యాన్ని అందించారు. వరద బాధితులకు సహాయం చేయండని మరికొందరు దాతలు ముందుకు వచ్చి నగదును కూడా ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ కోడూరి వెంకటేశ్వరరెడ్డి, దొండేటి కృష్ణారెడ్డి, అంబటి వెంకటేశ్వర రెడ్డి, పడాల భాస్కర్ రెడ్డి, వసంత, కల్లి సుబ్బారెడ్డి, గెల్లి మల్లికార్జునరెడ్డి, కల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్



నరసరావుపేట: స్థానిక పురపాలక సంఘ నూతన కమిషనరుగా ఎం.జస్వంతరావు సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి వచ్చిన కమిషనరుకు ఉద్యోగులు స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన కమిషనరు సి.రవిచంద్రారెడ్డి నుంచి చార్జ్ తీసుకున్నారు. మున్సిపల్ ఇంజినీరు కనకారావు, డీఈ ఓలేటి శ్రీనివాసరావు, ఆర్వో శ్రీనివాసరావు తదితర ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. పట్టణాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని నూతన కమిషనరు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని వేలూరురోడ్డు, క్రీస్తుకాలనీ, దాసరికాలనీ, మద్దినగర్ పరిసర ప్రాంతాల్లో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పోషకాహారంపై అవగాహన సదస్సు

శావల్యాపురం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలు కల్గిన ఆహారాన్ని తీసుకోవాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. సోమవారం మండలంలోని కనమర్లపూడి గ్రామంలో అంగన్‌వాడీ సెంటరులో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవటం ద్వారా రక్తహీనత గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఆకుకూరలు, పప్పు దినుసులు, కోడిగుడ్డు, వాటిలో అన్నీ రకాల పోషకాలు ఉంటాయన్నారు. అనంతరం పోష కాహారాన్ని కల్గిన వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు కుప్పం శ్రీలత, పంచాయతీ కార్యదర్శి డి.రవీంద్ర, సచివాలయ వేల్ఫేర్ వెంకట్రావు, ఎంపీపీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు వెంకాయమ్మ, ఆరోగ్య కార్యకర్త దాసరి రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, గోవిందమ్మ, ఏస్తేరు, గోపమ్మ, చంద్రమ్మ, శ్రీదేవి, ఏసమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ పృధ్వీరాణి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు

నరసరావుపేట రూరల్: రోటరీ క్లబ్ యూత్ యాక్టివిటీస్‌లో భాగంగా ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం పరుగుపందెం పోటీలు నిర్వహించారు. రోటరీక్లబ్ ఆర్‌ఏసీ చైర్మన్ రాయల శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ న్యూ జనరేషన్ చైర్మన్, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి షేక్ కరీంమొహిద్దీన్‌లు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ యూత్ యాక్టివిటీస్‌లోను ఈనెల 23 నుంచి ఈనెల 29వ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అండర్-15, అండర్-17, అండర్-29 విభాగాల్లో పరుగుపందెం నిర్వహించినట్టు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున బహుమతుల ప్రదానం చేస్తార ని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. నాగ మల్లేశ్వరరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కపలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ సాతులూరి శివకుమార్, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్,జిలాని మాలిక్ పాల్గొన్నారు.

విరాళాలు అందివ్వడం అభినందనీయం

నరసరావుపేట: విజయవాడ వరద బాధితులకు సహాయం చేయాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుతో మూడు రోజుల్లో రూ.350 కోట్ల విరాళాలు స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు ఇవ్వడం కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 33వ వార్డులో నిర్వహించిన స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలు, నాయకులు, అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు పులిపాక చంద్రశేఖర్, అబ్దుల్ గఫార్, మున్సిపల్ డీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పూర్తయిన క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో పీఈటీలు



క్రీడలు ప్రారంభిస్తున్న మండల విద్యాశాఖ అధికారి హవీలా



ఎంపికైన కబడీ క్రీడాకారులతో హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు

నాదెండ్ల: సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఖోఖో, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో అండర్14, 17 విభాగాల్లో బాలురు, బాలికలకు విడివిడిగా పోటీలు నిర్వహించారు. పోటీలను సర్పంచ్ ముసుగు శోభారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించి నియోజకవర్గానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కె.లక్ష్మీ, కృష్ణారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మేడ సుబ్బారావు, హెచ్ఎం వెంకటరావు, నియోజకవర్గ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు జంపని వసంతరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ షేక్ ఇస్మాయిల్, మండల కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల పీడీ అంజమ్మ పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని ఎంఈవో హవీలా ప్రారంభించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14 కబడీ జట్టుకు బాలికల విభాగంలో రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన కె. జెస్సీ, రొంపిచర్ల జెడ్పీపాఠశాలకు చెందిన ఎం. హారిక, సీహెచ్ శ్రీదేవి, ఎస్. పర్ణశ్రీ, డి.అఖిల కుమారి, జెడ్పీహెచ్ఎస్ ఉప్పలపాడుకు చెందిన పి.అంబిక, జి. సుమతి, ఆర్. పల్లవి, పి. తేజశ్వని, ఎం. మేఘన, ఈ. విష్ణుప్రియలు ఎంపికయ్యారు.

అలాగే అండర్-14 కబాడీ బాలుర విభాగంలో పి. హరికృష్ణ, కె. విజయనాగిరెడ్డి, జి. నవీన్, బి. రాజా వెంకట నరసింహా, బీజీఎం.పార్థసారధి, ఎం. విజయకుమార్, జి. వరుణ్‌సందీప్, ఎం. ప్రశాంతకుమార్, టి. సినొను, ఎం.సిద్దు, ఆర్. తరుణ్‌బాబు, బి.బాలకృష్ణలను జట్టులకు ఎంపిక చేయగా అదనపు క్రీడాకారులుగా సత్యభానుప్రకాష్, సి.హెచ్ చరణ్, వి. శ్రీకాంత్‌లను ఎంపిక చేశారు. అండర్-17 కబడీ జట్టుకు బాలుర విభాగంలో ఎస్. నరేంద్ర, టి. వెంకటేశ్వర్లు, ఒ.విజయ్, ఎస్.సిద్దుకార్తిక్, డి. నాగ చైతన్య, ఎన్. రాహుల్, ఎం. హరికృష్ణ, బి. శ్రీను, కె. కార్తిక్, సిహెచ్. పవన్, మనోహర్, ఎస్కె. ఖాజా, బి. యుగంధర్, అదనపు క్రీడాకారులుగా జి. రాజు, ఎస్కె. ఖాజామొహిద్దీన్, ఎస్కె. హుస్సేన్‌లను ఎంపిక చేశారు. యోగా అండర్-14 బాలుర విభాగంలో టి. జాన్‌పాల్, జి. దేవరాజ్, యోగా అండర్ -17 బాలుర విభాగంలో కె. రుద్ర ప్రతాప్ సైదులు రెడ్డి, యు. ప్రవీణ్ పాల్, యోగా అండర్-14 బాలికల విభాగంలో ఎం. గురువర్ధిని, ఎస్. సంగీత, చెస్ అండర్ -14 బాలుర విభాగంలో ఎస్కె. నూర్‌మహ్మద్, జి. శ్రీహరి లక్ష్మీ భాస్కర్, ఎ.మణికంఠరెడ్డి, బి. గోపిచంద్, ఎస్. ప్రవీణ్ కుమార్, చెస్ అండర్ - 14 బాలికల విభాగంలో జి. స్నేహ, ఎం. పూజ, ఎస్. స్నేహలత, పి. మహిమ, ఎల్. సాంబవిలు ఎంపికయ్యారు. చెస్ అండర్ 17 బాలరు విభాగంలో టి. గణేష్ శివమణికంఠ, బి. జయదీప్, ఎం. శివశంకర్ నారాయణ, జె. సాయి రఘురామ్, వి. వీరతేజేశ్వర్ ఎంపికయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల బి.ఎం. సుభాని, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఏడుకొండలు, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, చెప్పల్లి కోటేశ్వరరావు, ఝాన్సీ, కొల్లి శ్రీనివాసరావు, ఇజ్రాయిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బాడ్మింటన్‌కు శావల్యాపురం క్రీడాకారులు



ఎంపికైన బాలికల జట్టుతో శావల్యాపురం హైస్కూలు ఉపాధ్యాయులు

శావల్యాపురం: రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ క్రీడా పోటీలకు శావల్యాపురం హైస్కూలు బాలికల జట్టు ఎంపిక కావడం అభినందనీయమని శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్‌జీవో హోమ్స్ క్రీడా మైదానంలో జూనియర్స్ బాలికల విభాగంలో ఈనెల 22న బాల్‌బాడ్మింటన్ క్రీడా పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఆకుమళ్ళ సమీరా, కె.కావ్య, వేముల దివ్య, ఓర్సు స్రవంతి, ముట్లూరి లూధియా, బి.దేవమణి, ఆర్.రత్నకీర్తిన, ఉప్పు బసవరాణిలు పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎంపిక కావటం మంచి శుభపరిణామన్నారు. అక్టోబరు 5 నుంచి 7వ తేదీ వరకు విశాఖపట్టణం జిల్లా యలమంచిలి వద్ద నున్నపర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి పాల్గొంటారని పాఠశాల పీడీ రాగుల రాధాకృష్ణమూర్తి తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ చూపి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్, స్టాఫ్ సెక్రటరీ బెజవాడ నాగేశ్వరరావు, బి.భువనేశ్వరీ, టి.నిర్మల, కుమ్మరి శ్రీనివాస రాజు, శ్రీకాంత్, రవి ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు నియోజకవర్గ స్థాయి బాడ్మింటన్ పోటీలు

నరసరావుపేట ఈస్ట్: నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్, ఎంపిక పోటీలు మంగళవారం ఉప్పలపాడు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్టు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ సోమవారం తెలిపారు. అలాగే 24న నరసరావుపేట మండల, నియోజకవర్గ స్థాయి బాడ్మింటన్ పోటీలను డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు వివరించారు. బాడ్మింటెన్ పోటీల నిర్వాహకులుగా వి.రెడ్డిపాలెం మోడల్ స్కూల్ పీడీ ఎస్.వీరాంజనేయులు, ఇస్సప్పాలెం జడ్పీ హైస్కూల్ పీడీ ఎస్.వెంకటరామయ్య వ్యవహరిస్తారని తెలిపారు. క్రీడాకారులు 24న ఉదయం 9 గంటలకు తగిన ధృవపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



నరసరావుపేట: మండలంలోని యలమంద గ్రామానికి చెందిన రజక యువకుడు నూతన పాటి సుబ్బారావును కిడ్నాప్ చేసి కొట్టి చంపబోయిన అధికార టీడీపీ నాయకులు పుల్లెల దినేష్, మౌలాలి, వారి అనుచరులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బాధితులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాధితులు జిల్లాకలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులకు అర్జీలు అందజేశారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) జిల్లా కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనపై కేసు నమోదు చేసినా నిందితులను నేటికి అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. వారు కేసు ఉపసంహరించుకోకపోతే చంపేస్తామంటూ బాధితులు, వారి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారన్నారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి నిందితులను అరెస్టుచేసి బాధిత రజక కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పీడీఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వర రావు, నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, బీసీ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, ఎంసీపీఐ నాయకులు ఓర్సుకృష్ణ, రజక సంఘం నాయకురాలు పార్వతి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పులిచర్ల సంస్మరణ సభ

నరసరావుపేట ఈస్ట్: పేద విద్యార్థుల అభ్యున్నతికి పులిచర్ల సాంబిరెడ్డి కృషి చేశారని పలువురు వక్తలు తెలిపారు.పెదచెరువులోని కస్తూర్బాగాంధీ బాలిక పాఠశాలలో సోమవారం రిటైర్డ్ పంచాయతీ రాజ్ సూపరింటెండెంట్ పులిచర్ల సాంబిరెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేవతి, శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి పాల్గొని సాంబిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగిగా పలు ప్రాంతాలలో పని చేసిన సాంబిరెడ్డి పేద విద్యార్థులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు అన్నదానం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం. ప్రమీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి పొలం పిలుస్తోంది

శావల్యాపురం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు తెలిపారు. సోమవారం స్థానిక రైతుసేవా కేంద్రంలో ఏవో మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం అవుతుందన్నారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం నుంచి అన్ని గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయాధికారి ఎ.హరిప్రసాద్ చెప్పారు. వ్యవసాయశాఖతో పాటూ ఉద్యానవన, పశుసంవర్ధక, అనుబంధ శాఖల అధికారులు హాజరౌతారన్నారు.

బొల్లాపల్లిలో కిట్ల పంపిణీ



బొల్లాపల్లి: మండల కేంద్రంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై కూటమి వంద రోజుల పాలనలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఇంటింటికీ తిరిగి వంద రోజుల పాలన స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. అనంతరం ఐసీడీఎస్ పోషకాహార మాసోత్సవాల భాగంగా గర్భిణులు, బాలింతలకు బాలసంజీవిని కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన నేతలు ఎస్.శ్రీనివాసరావు, కె.నాగశ్రీనురాయల్, మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు, తహసీల్దార్ ఎ.వి.సుధాకర్, ఎంపీడీవో షేక్ గౌసియాబేగం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్విజ్ విజేతలను అభినందించిన కలెక్టర్



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ గనోరే, అధికారులు

నరసరావుపేట: రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో ద్వితీయస్థానం పొందిన శంకర భారతీపురం విద్యార్థులు బి.శ్రావణి (8వ తరగతి) జి.నాగశ్రీ (9వ తరగతి)లను జిల్లా కలెక్టర్ బి.అరుణ్‌కుమార్, జేసీ సూరజ్ గనోరేలు అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులతో కలిసి కలెక్టర్‌ను కలిశారు. వారిని అభినందిస్తూ జీవితంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కోసం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ ఫెస్ట్‌లో భాగంగా తాడేపల్లిలోని కేఎల్ యూనివర్సిటీలో గత బుధవారం 18వ తేదీన క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా తరపున వీరిద్దరూ హాజరై విజేతలుగా నిల్చారు. వీరికి శంకర భారతీపురం స్కూలు బయాలజీ సైన్స్ టీచర్ సూరిబాబు మార్గదర్శకులుగా వ్యవహరించారు. వీరిని త్వరలో నేషనల్ క్విజ్ కాంపిటీషన్స్‌లో పాల్గొనేందుకు పంపడం జరుగుతుందని ఏపీ శాక్స్ అధికారులు తెలిపారు. అభినందించిన వారిలో డీఆర్వో కె.వినాయకం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా ఏపీ సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానిభాష, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, స్కూలు యాజమాన్యంతో పాటు తోటి విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



నరసనరావుపేటలో ఆందోళన చేస్తున్న నాయకులు

చిలకలూరిపేట: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుపై కార్మికరంగం సంఘటితంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని ఎన్ఆర్‌టీసెంటర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు ప్రకటించాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటులో ఎలాంటి చర్చ పెట్టకుండా బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను ఆమోదించిందని గుర్తు చేశారు. ఈ లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను కాలరాసి, కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కార్మిక శ్రమను దోచుకొనే విధంగా ఉన్నాయని విమర్శించారు. దీనిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మిక వ్యతిరేక విధానాలను అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు పేలూరి రామారావు, బి.లలిత, తోట నరసమ్మ, సుంకర రత్తయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, మొహమ్మద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట ఈస్ట్: కార్మిక హక్కులను హరించేలా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల రద్దు కోరుతూ కార్మిక, రైతు సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చిత్రాలయ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, షేక్.సిలార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ కొనసాగించాలి

అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని



మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చిలకలూరిపేట: వలంటీర్ వ్యవస్థను యధాతథంగా కొనసాగించాలని అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని కోరారు. వలంటీర్ వ్యవస్థ కొనసాగించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పురపాలక సంఘానికి చేరుకొని మున్సిపల్ మేనేజర్ నగీనా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వారి వేతనాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతామని ప్రకటించిన విషయం గుర్తు చేశారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచినప్పటికీ వలంటీర్ వ్యవస్థపై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కరమన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే వలంటీర్ వ్యవస్థ ఎంతో అవసరమన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వలంటీర్లకు జీతాలు చెల్లించటం లేదని, వారి పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు అందక రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల మంది వలంటీర్లు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, వలంటీర్లు వెంకటేష్, షఫీనా, పోలేశ్వరి, మరియమ్మ, శివానాయక్, నసిరుద్దిన్, మౌనిక, రాజ్యలక్ష్మి, మన్సూర్, జిలాని పాల్గొన్నారు.

29న వినుకొండలో 2కే రన్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్‌లు

వినుకొండ(నూజెండ్ల): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో గుండె పదిలం కోసం వాకింగ్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ 2కే రన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ వాక్‌ను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఉదయం 7గంటలకు ప్రారంభిస్తారన్నారు. పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. మొదట రిజిస్ట్రేషన్ చేయించుకున్న 400 మందికి ఒక టీషర్ట్, క్యాప్, రూ.2వేలు విలువైన గుండెపరీక్షల కూపన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలను 9281107993, 9281107992 నంబర్లను సంప్రదించాలన్నారు.

చిత్రకారుడు ప్రసాదరావుకు పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న ప్రసాదరావు

వినుకొండ(నూజెండ్ల): పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బి.ప్రసాదరావుకు జాతీయ నంది పురస్కారం లభించింది. ఈ మేరకు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగిన కాళోజీ స్మారక సంస్థ, జాతీయ తెలుగు వెలుగు సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రసాద్‌కు ఈ అవార్డును అందజేశారు. ప్రసాద్ గీసిన చిత్రకళను వారు అభినందించారు. అవార్డు అందుకున్న ప్రసాదరావును పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

నైస్ పాఠశాలకు ఇన్నర్‌వీల్ సాయం

నాదెండ్ల: కనపర్రు శివారు మైనంపాడు గ్రామంలోని నైస్ పాఠశాలకు చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రూ.50 వేలు విలువైన రిఫ్రిజిరేటర్, విద్యాసామగ్రి అందించారు. క్లబ్ పూర్వ అధ్యక్షురాలు నార్నె విజయలక్ష్మి అందించిన ఆర్థికసాయంతో ఆమె భర్త వీరయ్యచౌదరి జ్ఞాపకార్థం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ, విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నార్నె జయలక్ష్మీ, సభ్యులు దండా రమాదేవి పాల్గొన్నారు.

రోగుల బాధ చూడలేక..!



గత ఐదు రోజులుగా ప్రభుత్వ వైద్యులు స్ట్రైక్‌లో భాగంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసిబ్బంది రోగులకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. జీవో నెం. 85తో గత ఐదు రోజులుగా పీహెచ్‌సీ, ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న వైద్యులందరూ స్ట్రైక్‌లో వెళ్లిపోవడంతో రోగులకు చికిత్స అందజేయడంలో వైద్యసిబ్బందే వైద్యులుగా మారారు. బొల్లాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్, వైద్యసిబ్బంది రోగులకు చికిత్సలు అందజేస్తున్నారు. జీవో నెం. 85లో ఉన్నత చదువులకు వెళ్లే వైద్యులకు గత ప్రభుత్వంలో ఉన్న కోటాను తగ్గించడంతో ఆయా పీహెచ్‌సీల్లో స్ట్రైక్‌లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైద్యులు వాపోతున్నారు.

– బొల్లాపల్లి

మిద్దె తోటలపై మహిళల ఆసక్తి



మొక్కలను పంపిణీ చేస్తున్న డీపీఎం అమలకుమారి

నరసరావుపేట రూరల్: మహిళలు ప్రకృతి వ్యవసాయం చేయడంతో పాటు మిద్దె తోటల పెంపకంపై ఆసక్తి చూపిస్తున్నారని జిల్లా ప్రకృతి వ్యవసాయ డీపీఎం కె.అమలకుమారి తెలిపారు. పట్టణంలోని అంజిరెడ్డి సమావేశ మందిరంలో సోమవారం మిద్దె తోటకు అవసరమైన మొక్కల పంపిణీ నిర్వహించారు. ఈసందర్భంగా అమలకుమారి మాట్లాడుతూ పట్టణంలో నివసిస్తూ పెరటి తోటలు పెంచే అవకాశం లేని వారు మిద్దె తోటల పెంపకంపై ఆసక్తి చూపిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మహిళలు వంటి ఇంటికి అవసరమైన ఆకుకూరలను, కూరగాయలను మిద్దె తోటలు, పెరటి తోటలు వేసి ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించుకొని ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

వల్లబోతుల వెంకట సుబ్బయ్య తండ్రి వల్లబోతుల నాగభూషణం, వయస్సు 54 సంగాలు, కేసానుపల్లి గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా వాస్తవ్యుడనైన నేను, నా తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్లు నెంబర్లు 13721/2006, 13722/2006 లను లింక్ సహితం తీసుకొని నరసరావుపేట వస్తుండగా ది.10-09-2024 పోగొట్టుకుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రసుకు గానీ, క్రింద తెలిపిన సెల్‌కు గానీ తెలుపగలరు.

వల్లబోతుల వెంకట సుబ్బయ్య
సెల్: 98664 65320